# వ్యక్తిగతాలు (వెంకోజీ)

రచన
కృష్ణశర్మ

పుస్తకానికి అట్టమీద అరణాలు విలువవేసి ఎనిమిదణాలు కావాలనడం ధర్మంకాదు. అలాగే మానవ జీవితానికీ ఒక విలువ ఉంటుంది. అది వయస్సు. వయస్సు ఎక్కువౌతూన్నకొద్దీ విలువ హెచ్చుతుంది— ఆ విలువ పొందడానికి యువకులు కొంతకాలం నిరీక్షించాలి. అలా నిరీక్షించలేని యువకుల గురించి రెండు మాటలు వ్రాస్తాను— వయస్సుచూస్తే పాతికేళ్ళలోపు— ఆకారవికారాలూ— కట్టూబొట్టూ— మొదలైన పద్ధతుల్లో ముసలాళ్ళని అనుకరించడం. ఈ 20 శతాబ్దంలో కూడా చాలామంది యువకులలో ముసలి లక్షణాలు కనిపిస్తాయి. [illegible]మనిషితరహా— హుందా గిరీ— మొదలైన పేర్లుపెట్టి ముసలితనాన్ని ఆరాధించడం వాళ్ళకి సరదా ? గెటప్ అంతా నలభై సంవత్సరాలు దాటిన మనుష్యులకు తగ్గట్టూ ఉంటుంది. ఒక చవకరకం కళ్ళజోడు— కాళ్ళకి చెప్పులు— పుడకంచు పంచకట్టు— కళ్ళలాల్చీ— వయస్సు పాతికేళ్ళలోపు— ఈ పద్ధతిలో ముసలితనాన్ని ఆహ్వానించేవారి మనస్తత్వం కూడా విచిత్రమైన వైరాగ్యభావంతో కూడివుంటుంది— వాళ్ళ హృదయంలో నిరాశ— దైన్యం— వైరాగ్యం— ఇందులో ఇంకోతరహా — మనుష్యులున్నారు— ప్రపంచానికి వారేదో గొప్ప నేరంచేసినట్టూ, ఆ నేరానికి ఏదో చెప్పలేని శిక్ష అనుభవిస్తూన్నట్టూ కనిపిస్తారు. అందరి హృదయాలూ కనిపెట్టుకొని తిరగడం—అందరికంటే తాను అధమాధముడనుకోవడం — సాహసించి తెల్లటిబట్ట కట్టుకోలేరు — అలాగని లుబ్ధులా అంటే యెంతమాత్రం కారు— వారు చేసే ఖర్చుకు ఎకౌంటే వుండదు— ప్రపంచంలో ప్రతి మనిషీ అతని దృష్టిలో జడ్జియే— తాను ప్రతీ మనిషికీ యేదో అపరాధం చేసినట్టే భావిస్తూ జీవించే ప్రకృతులు. వెంకోజీ గురించి మీరు విన్నారో లేదో— అతడు చిన్న ప్లీడరు గుమస్తా— వెంకోజీకి కోరికలులేవు— వాంఛలు లేవు— చినిగిపోయిన బాడీ తొడుక్కొని, మాసిపోయిన పంచ కట్టుకొని, అలాటిదే తుండుగుడ్డ పైమీద వేసుకొని తన ప్లీడరు తిరువేంగడాచారి పంగనామాలుచూస్తూ జీవితమంతా గడిపేయగలడు— అందర్నీ పొగుడుతూ అందరివద్దా తానో అపరాధిలాగ సంచరిస్తూ వుండడం అతని స్వభావం.

* * *

మునసబుకోర్టు వరండా పార్టీలతో కిటకిట లాడుతూంది. వెంకోజీ ఇద్దరు పార్టీలను వెంటబెట్టుకొని తిరుగుతూన్నాడు. ఇంతలో కోర్టు బంట్రోతు కేకేశాడు— వెంకోజీ మునసబుగారి యెదుట నిలబడి దండంపెట్టి కాగితం ఒకటి అందించాడు. మునసబు కళ్ళద్దాలు మీదికి జరిపి వెంకోజీని పరకాయించి చూచి "తిరువెంగడాచారి. బి. ఏ. బి. ఎల్. మీరేనా?" అని అడిగాడు. కాదంటే ఏం ప్రమాదమో అని, వెంకోజీ "యస్ సార్"

"శ్రీవిస్ ఆమ్లా"
తలనూనె
శిరస్సుకు, శిరోజములకు
ఉత్తమమైన టానిక్
అన్ని షాపులలోను దొరుకును

అన్నాడు. మునసబు మరోసారి వెంకోజీని మొహం వంకచూచి "సాయంత్రం ఆరుగంటలకు మీరు మా బంగాళాకి రండి. మీరు కోరినట్టు మీ కేసు 21-వ తేదికి వాయిదావేశాను. వెళ్ళండి" అన్నాడు. వెంకోజీ "చిత్తం" అని బయటికి వచ్చాడు.

సాయంత్రం ఆరు గంటలకు సమంగా వెంకోజీ మునసబుగారి ఆవరణలో ప్రవేశించాడు. ఎదురుగా వరండామీద మునసబుగారింట్లో అంట్లుతోమే "ముంగి" కొడుకు రెండేళ్ళ బాలుడు ఆడుకుంటున్నాడు— ఆ బాలుడు ఎదురుపడడం ఒక పెన్నిధి కంటపడ్డట్టు భావించాడు వెంకోజీ— వెంకోజీ ఎవరింటికి వెళ్ళినా వాళ్ళ పిల్లల్ని ఎత్తుకొని ముద్దులాడి వాళ్ళద్వారా పెద్దవాళ్ళ పరిచయం— ఆదరణ పొందడం మామూలు— అలాగే పాపం నౌకరీదాని కొడుకును ఎత్తుకొని వెంకోజీ తెగ ముద్దులాడుతూ వరండాదాటి పిల్లవాడితో మునసబుగారి ఆఫీస్ రూమ్‌లో ప్రవేశించాడు. మునసబుగారు దీక్షతో ఏదో వ్రాసుకుంటున్నారు. వెంకోజీ ఆ బాలుణ్ణి సోఫామీద కూచోబెట్టి— "బాబూ ఈ చిన్నవాడు మీ అదృష్టంకొద్దీ పుట్టాడనుకోండి— మూడు మూర్తులా మీరే వీడు వీడే మీరు— ఆ కళ్ళూ— ఆ నోరూ— ఆ పెదవులూ అచ్చంగా మీరే— వీడి అదృష్టమంతా వీడి కళ్ళల్లోనేవుంది— మీరు మునసబీచేస్తే— వీడు జడ్జీ అవుతాడు" అంటూ గుక్కతిప్పుకుండా వెంకోజీ పిల్లవాడిగురించి చెబుతూవుంటే మునసబు లోలోపల తబ్బిబ్బుపడిపోతున్నాడు. మూడేళ్ళనుంచి నేటి వరకూ తనకూ ముంగికీ తప్ప వేరొకరికి తెలియని గర్భ రహస్యం ఈ కొత్తవ్యాళ్ళో యితనికెలా తెలిసిందో? మునసబు తలలో ముంగికీ తనకీ మధ్య జరిగిన రహస్యకథనం రైలు చక్రాల్లాగ తిరుగుతున్నాయి. మునసబు తత్తరపాటుతో వెంకోజీ రెండు చేతులు పట్టుకొని— "మీరీ రహస్యం యెవరికీ చెప్పకూడదు" అన్నాడు— కొంపతీసి తన కొడుకు జడ్జీకావడం యీ తండ్రికి ఇష్టంలేదేమో అనుకున్నాడు వెంకోజీ— ప్రాచీన భారతీయ సాముద్రిక శాస్త్రం ఇంకా వెంకోజీలో జీవించివున్నదనీ— రేపు ప్లీడరుతో యీ ముచ్చట చెబితే తనకు అగౌరవం కలుగుతుందనీ మునసబు భయపడుతున్నాడు.

వెంకోజీకి మునసబుగారిచ్చిన ధోవతీ— కోటూ తలపాగా తిరువెంగడాచారి ధరించి ఇరవైయ్యోకటో తేదీ వాయిదానాడు మునసబు ముందు హాజరయాడు— వెంకోజీ యాథా మూవక మూవకః అన్నట్టు అదే గెటప్.





ఏ విషయంలో గాని నాయకత్వము సంపాదించుట గాని లేక నిలబెట్టుకొనుట గాని సులభముగాదు. బల వర్ధకౌషధములలో పండిత డి. గోపాలాచార్లవారి జీవామృతము నాయకత్వము వహించియున్నది. ఏలనన అది పలు సంవత్సరముల పరిశోధనా ఫలితముగ, తయారుచేయబడినది. శరీరము, మెదడు, నరములు, బలపరచుటలోను, బలహీనత, జీవశక్తి తగ్గుట మొదలగు వాటిని పోగొట్టుటలోను దానికి సాటిలేదు. అది శరీరమునకంతట క్రొత్త జీవము నిచ్చును.



ఆయుర్వేదాశ్రమము

79, గోపతి నారాయణస్వామిచెట్టి రోడ్

త్యాగరాయనగర్, మద్రాసు

[అందరు కెమిస్టుల వద్దను దొరకును]